నమస్తే తెలంగాణ
బుధవారం 18 సెప్టెంబర్ 2024
WEDNESDAY, SEPTEMBER 18, 2024

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

### -పాల్గొన్న కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. భారతదేశ పారిశ్రామికరంగ ప్రగతికి తార్కాణం విశ్వకర్మ అని కలెక్టర్ కొనియాడారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విరాట్ విశ్వకర్మ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. అర్హులైన అన్ని కుల వృత్తులు, చేతివృత్తులవారు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ అధ్యక్షుడు వెంకటాచారి, విశ్వకర్మ సంఘాల నాయకులు కృష్ణ చిత్తరంజన్, కొండయ్య, ఎం.అజయ్, వెంకటేశ్ సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ ..**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ శశాంక మంగళవారం స్వచ్ఛతా హై సేవా–2024 పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే..

**సిద్ధించిన తెలంగాణ.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి**



వికారాబాద్ కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



రంగారెడ్డి కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి , కలెక్టర్ శశాంక, తదితరులు

వికారాబాద్, సెప్టెంబర్ 17 : అమరుల త్యాగం మరువలేనిదని..వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది అసమాన త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచేందుకు అందరూ సహకరించాలని ఆకాంక్షించారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు వికారాబాద్ జిల్లాలో 1.79 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, గ్యాస్ సబ్సిడీ పథకంతో 1,20,000 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని.. గృహజ్యోతి కింద ఆగస్టు నెల వరకు 1,26,000 కుటుంబాలకు జీరో బిల్లును జారీ చేశామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 3,200 మంది ఉచిత వైద్య సేవలు పొందారన్నారు.

ఈ సందర్భంగా సంఘం లక్ష్మీబాయి, కొత్తగడి సాంఘిక సంక్షేమ, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం వారికి సభాపతి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, పరిగి, తాండూరు, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, యాదయ్య, ఎస్పీ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారమేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రంగారెడ్డి, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ గడ్డ మీద ఎంతోమంది చేసిన అసమాన త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సిద్ధించిందని సీఎం సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్‌రెడ్డి అన్నారు. కొంగరకలాన్‌లోని రంగారెడ్డి కలెక్టరేట్‌లో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతతోపాటు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు నిజాం వ్యతిరేక పోరాటంలో రంగారెడ్డి జిల్లా ముందున్నదన్నారు. కొండా వెంకటరంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కాటం లక్ష్మీనారాయణ, గంగారం వంటి ఎంతోమంది ప్రముఖులు కీలకపాత్ర పోషించారని కొనియాడారు. మలిదశ ఉద్యమంలోనూ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుగ్గా పాల్గొన్నారని, అమరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందున్నదని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఇప్పటివరకు 14 కోట్ల 82లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారని, ఆరోగ్యశ్రీ పథకం కింద 11వేల మంది ఉచిత వైద్య సేవలు పొందారన్నారు. గ్యాస్ సబ్సిడీ పథకంతో 1,97,973 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని.. గృహజ్యోతి కింద 3,40,000 కుటుంబాలకు జీరో బిల్లును జా రీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాశ్‌గౌడ్, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్వో సంగీత, కలెక్టరేట్ ఏవో సునీల్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం కలిసిన భువనగిరి పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్, మంచాల మండల పార్టీ అధ్యక్షుడు చీరాల రమేశ్, నాయకులు – ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

వికారాబాద్, సెప్టెంబర్ 17 : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ కార్యా లయాల ముందు పాలకులు, అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంపై ఎస్పీ నారాయణరెడ్డి, మున్సిపల్ కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయాలపై చైర్‌పర్సన్ మంజులారమేశ్, ఆయా ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.



వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ కార్యాలయంపై జెండా విష్కరణ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల



షాబాద్, మల్లారెడ్డి గూడలో రూ.2.66లక్షలకు వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న అమీర్‌పేట గోవర్ధన్‌రెడ్డి



షాబాద్‌లో రూ.14,200కు లడ్డూను దక్కించుకున్న రాపోలు స్నిగ్ధాశరణ్య

షాబాద్, చందనవెల్లిలో రూ.1.05లక్షలకు లడ్డూను దక్కించుకున్న బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశ్





మొయినాబాద్‌లోని కనకమామిడి గ్రామంలో రూ.1.40 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న బీఆర్‌ఎస్ నేత చాకలి అరవింద్

## నెల రోజుల్లో బీటీ రోడ్ల పనులు ప్రారంభం

### పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి



పెద్దేముల్ తండా నుంచి ఇందూరు గ్రామం వరకు మంజూరైన రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ రెడ్డి, పీఆర్ డీఈ నాగభూషణం

పెద్దేముల్, సెప్టెంబర్ 17 : మండలంలోని అన్ని బీటీ రోడ్లకు ఎస్టిమేషన్లు వేసి త్వరలోనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ శాఖ ఈఈ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దేముల్ తండా, ఇందూరు, దారుణివాగు తండా, కందనెల్లి, కందనెల్లి తండా, బండపల్లి, తదితర గ్రామాల్లో రోడ్లు వేసే ప్రాంతాలు, వాగులను తాండూరు పీఆర్ డీఈ నాగభూషణం తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు మం డలంలోని పలు రోడ్లను పరిశీలించామని, ఈ రోడ్లకు సీఆర్‌ఆర్ (కన్‌స్ట్రక్షన్ రూల్ ఆఫ్ రోడ్డు) నిధులు మంజూరయ్యాయన్నారు. రూ.2.75 కోట్లతో పెద్దేముల్ తండా నుంచి ఇందూరు గ్రామం వరకు 4.2 కి.మీ రోడ్డు, రూ.1.15 కోట్లతో ఇందూరు పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి పెద్ద వాగు వరకు ఉన్న 1.5 కి.మీ, రూ.2.40 కోట్లతో ఇందూరు నుంచి దారుణివాగు వరకు ఉన్న 3 కి.మీ, రూ.1.50 కోట్లతో కందనెల్లి నుంచి కందనెల్లి తండా వరకు ఉన్న 2 కి.మీ, రూ.70 లక్షలతో కందనెల్లి నుంచి అప్రోచ్ రోడ్డు బండపల్లి వరకు కిలోమీటర్ మేర రోడ్డును క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. మండలానికి మంజూరైనా అన్ని బీటీ రోడ్లకు ఎస్టిమేషన్లను పూర్తిచేసి త్వరలో టెండర్లు పిలిచి నెల రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూ స్తామని ఈఈ తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఎండీ.రియాజ్ ఉన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించాలి

### జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి పద్మజారమణి



యాచారంలో మొక్కలు నాటుతున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి పద్మజారమణి

యాచారం, సెప్టెంబర్ 17 : మండలంలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి పద్మజారమణి అన్నారు. మండల కేంద్రంలో స్వచ్ఛతా హి సేవా–2024 పక్షోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి.. ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటి నీళ్లు పోశారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పద్మజారమణి మాట్లాడుతూ.. స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈనెల 17నుంచి అక్టోబర్ 2వరకు రోజువారీ కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో పక్కాగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పచ్చదనం కోసం మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, ఏఓ హరినాథ్, ఈసీ శివశంకర్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధి కారు లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలం , కర్ణంగూడలో గణనాథుడి లడ్డూను 10,1000లకు ఆరోసారి కైవసం చేసుకున్న వినయ్‌రెడ్డి..



మంచాలలో రూ.లక్షా 116లకు లడ్డూను కైవసం చేసుకున్న మహేందర్‌రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, జాఫర్‌గూడ హనుమాన్ ఆలయంలో గణనాథుడి లడ్డూ వేలం పాటలో రూ. లక్షా 6వేలకు దక్కించుకున్న కోట వెంకట్‌రెడ్డి, కోట సుదర్శన్ రెడ్డి – అబ్దుల్లాపూర్‌మెట్

# పోటాపోటీగా లడ్డూల వేలంపాట

రంగారెడ్డి జిల్లా పరిధిలో 11 రోజులపాటు పూజలందుకున్న గణనాథుల నిమజ్జనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి జోరుగా లడ్డూల వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పలువురు పోటాపోటీగా పాల్గొని లడ్డూలను కైవసం చేసుకున్నారు.



తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను రూ.3.6 లక్షలకు దక్కించుకున్న కె. శ్రీధర్



యాచారం మండలం, నజ్దిక్‌సింగారంలో రూ.1,21,201లకు లడ్డూను దక్కించుకున్న రాఘవేందర్‌రెడ్డి



చేవెళ్ల మండల పరిధి, దేవునిఎర్రవల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.2 లక్షల 51 వేలకు దక్కించుకున్న కరికె సత్యనారాయణ



మొయినాబాద్‌లోని ఎన్కేపల్లి గ్రామంలో రూ.7.71 లక్షలకు లడ్డూను దక్కించుకున్న బీఆర్‌ఎస్ నేత సుభాష్‌ముదిరాజ్



మొయినాబాద్, బాకారం గ్రామంలో రూ.6.01 లక్షలకు కైవసం చేసుకున్న బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి



మొయినాబాద్‌లోని జీవన్‌గూడ గ్రామంలో రూ.4,10,500లకు లడ్డూను కైవసం చేసుకున్న ఎవర్‌గ్రీన్ యూత్ అసోసియేషన్ సభ్యులు

# పర్యావరణాన్ని కాపాడాలి..

## చేవెళ్ల ఆర్డీవో సాయిరాం

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 17 : స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు, స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్లలోని పల్లె ప్రకృతి వనంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, చేవెళ్ల ఏసీపీ కిషన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు యాదయ్య, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, సొసైటీ డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నాయకులు రవి, సయ్యద్ ఫరూఖ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

- శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి సింగపూర్ టవర్ వద్ద స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం, గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాలొన్నారు.
- షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా – 2024 కార్యక్రమంపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ వెంకన్నతో కలిసి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పాల్గొన్నారు. పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అక్టోబర్ 2వరకు ఈ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.
- తుర్కయాంజాల్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువు వద్ద స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం గురించి తెలియజేస్తూ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.
- పెద్దఅంబర్‌పేట : పెద్దఅంబర్‌పేటలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చెవుల స్వప్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, లక్ష్మణ్, కమిషనర్ రవీందర్‌రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి, సింగపూర్ టవర్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు




పెద్దఅంబర్‌పేటలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు